Wealth More

వెల్త్‌మోర్ షేర్‌గురు ™
విశ్లేషణాత్మక వార పత్రిక

సంపుటి : 07
సంచిక : 04
ఏప్రియల్ 20 - 26, 2015

ఎడిటర్: శివ నాగేశ్వర రావు దోరడ్ల, B.Com., FCA



గురు బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః

**ఎడిటర్:**
శివ నాగేశ్వరరావు దోరడ్ల, B.Com., FCA
**అసోసియేట్ ఎడిటర్:**
వెంకటేశ్వర చౌదరి ద్రోణవల్లి, M.Sc.
**సబ్ ఎడిటర్స్:**
లయన్. జె.వి.ఎస్ కృష్ణమూర్తి
బి. ప్రభాకర్,
జె.జె. కుమార
**సర్క్యులేషన్ మేనేజర్ :** ఎమ్.సత్యారెడ్డి
**డి.టి.పి / డిజైనింగ్**
కళాజ్యోతి పద్మిగోళ్ళ
బొల్లిముంత వంశీ పవన్
ఎస్‌వి సాయికృష్ణ
**కంటెంట్ :** గిరీష్.

**షేర్‌గురు బ్లాగ్స్**
www.shareguruteluguweekly.com
www.shareguruteluguweekly.blogspot.in
www.facebook.com/wealthmoreshareguru
www.twitter.com/shareguruweekly

**కార్పొరేట్ ఆఫీసు @ హైదరాబాద్**
Wealth More Media (P) Ltd.
# 602, 6th Floor, Babukhan Estate,
Basheer Bagh, Hyderabad - 500001.
Ph. No : 040- 23318636
Mobile No : 90144 90744

పాఠకులు, చందాదారులు మీ సందేహాలు, సమాధానాలు, అమూల్యమైన అభిప్రాయాలు, మరేదైనా సమాచారం కొరకు ఈ క్రింది నెంబర్లో మాత్రమే సంప్రదించవలెను.
**90144 90744**

**సంపాదకీయం**

## ఫైన్ మూవ్‌మెంట్

ఫైన్ రిఫైనింగ్ మార్జిన్‌లతో రిలయన్స్ ప్రకటించిన అద్భుత ఫలితాలు, టిసియస్ ఫలితాల ప్రకారం 2014-15 ఆర్థిక సంవత్సర కార్పొరేట్ ఫలితాలు మార్కెట్‌లో ఫైన్ మూవ్‌మెంట్‌ను తీసుకురాబోతున్నాయి. నిఫ్టీలో 5.13%, సెన్సెక్స్‌లో 6.29% వెయిటేజ్ కల్గిన రిలయన్స్ ఈ మూవ్‌మెంట్‌కు కారణమౌవబోతోంది.

రిలయన్స్ మార్చి 31తో ముగిసిన 2014-15 చివరి త్రైమాసికంలో ఏకీకృతంగా రూ. 6,243 కోట్ల నికర లాభాన్ని ఆర్జించి గత 7 సంవత్సరాలలో, 1 త్రైమాసికంలో ఆర్జించిన గరిష్ఠ నికర లాభంగా నమోదైంది. సమీకృతంగా రిలయన్స్ 2013-14 సంవత్సరంలో ఆర్జించిన రూ. 22,493 కోట్ల నికర లాభం కన్నా 4.8% ఎక్కువగా 2014-15లో రూ. 23,566 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. సమీకృత టర్నోవర్ 1.06 లక్షల కోట్ల నుండి 33.3% తక్కువగా 70,863 కోట్లుగా నమోదైనప్పటికీ, ముడి చమురు ధరలు 50% మేర క్షీణించడంతో రిలయన్స్ పీపా చమురు శుద్ధీకరణకు గత సంవత్సరంలో ఆర్జించిన 9.3 డాలర్ల కన్నా ఎక్కువగా అద్భుతంగా 10.1 డాలర్ల మేర లాభాన్ని ఆర్జించింది.

రిలయన్స్‌లోని రిటైలింగ్ విభాగం 2014-15 సంవత్సరంలో 9 లక్షల చదరపు అడుగుల అదనపు విక్రయ వైశాల్యంతో కొత్తగా 930 స్టోర్‌లను ఏర్పరచింది. మార్చి 31 2015న 200 పట్టణాలలో విస్తరించిన మొత్తం 2,621 స్టోర్‌ల ద్వారా 1.25 కోట్ల చదరపు అడుగుల వైశాల్యంలో రిటైలింగ్ విక్రయాలను నిర్వహిస్తోంది. ఈ విభాగం 2013-14 లో ఆర్జించిన రూ.118 కోట్ల నిర్వహణా లాభం కన్నా 253% ఎక్కువగా 2014-15 లో రూ.417 కోట్ల నిర్వహణా లాభాన్ని ఆర్జించింది. రిలయన్స్ సంస్థ రిలయన్స్‌ఫ్రెష్ డైరెక్ట్‌కామ్‌తో భారీగా ఈకామర్స్ రంగంలోకి ప్రవేశించ బోతోంది.

ఈ అద్భుతమైన నికర లాభంతో రూ. 1.8 లక్షల కోట్ల నిధులతో రిలయన్స్ సంస్థ పెట్రోకెమికల్స్, పాలిమర్స్, టెలికమ్యూనికేషన్స్, రిటైలింగ్, అమెరికాలోని షేల్ గ్యాస్ సెక్టార్లలో చేపట్టిన విస్తరణ సజావుగా కొనసాగనుంది. మార్చి 31, 2015 వరకు లక్ష కోట్ల నిధులను సామర్థ్య విస్తరణకై వినియోగించింది. భారత జిడిపిలో 5% వాటాను సమకూరుస్తున్న రిలయన్స్ వార్షికంగా 5% మేర వృద్ధిచెందడం అపారమైన అవకాశాలను కల్పించబోతోంది. (తరువాయి పేజిలో)

**Online Edition (Notice)**
YOUR QUERIES WILL BE ANSWERED BY OUR CORE TEAM, PLEASE VISIT:
www.shareguruteluguweekly.com

టీసియన్ ఇన్సూరెన్స్, టెలికమ్, ఎనర్జీ రంగాలలో తక్కువ టర్నోవర్ నమోదు చేసినప్పటికీ 0.18% అధిక్యతతో 27.2% నిర్వహణా లాభాన్ని ఆర్జించ గలిగింది. టీసియన్ లిస్టయి 10 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా రూ. 2,628 కోట్లను ఉద్యోగులకు బోనస్‌గా చెల్లించడం కంపెనీ దీర్ఘకాలిక దృష్టికి అద్దం పడుతోంది.

ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఆర్‌ఎస్ సాఫ్ట్‌వేర్‌లు, మైండ్‌ట్రీ సాఫ్ట్‌వేర్‌లు చక్కటి వార్షిక ఫలితాలను ప్రకటించాయి. ఈ ఫలితాల విశ్లేషణతో 2014-15లో కార్పొరేట్ రంగం చక్కటి నాల్గవ త్రైమాసిక మరియు వార్షిక ఫలితాలు ప్రకటించబోతోంది.

మార్చి మాసంలో ఎగుమతులు తగ్గాయి. ఎగుమతులతో పాటు దిగుమతులు తగ్గాయి. అంతర్జాతీయంగా పెట్రోల్ ధరలు, కమాడిటీ ధరలు తగ్గడంతో విలువాధారితంగా ఎగుమతులు తగ్గాయే తప్ప, పరిమాణాత్మకంగా ఎగుమతులు పెరిగాయి. వాస్తవంగా 2013-14లో ఉన్న 137 బిలియన్ డాలర్ల ట్రేడ్ డెఫిసిట్ 2014-15 సంవత్సరంలో 135.8 బిలియన్ డాలర్లకు తగ్గింది.

వాతావరణ విశ్లేషణా సంస్థ స్కైమేట్ అంచనాల ప్రకారం ఋతుపవనాలు 4 రోజుల ముందుగానే మే 27వ తేదీన కేరళ తీరాన్ని తాకనున్నాయి. 49% అంచనాతో సాధారణ వర్షపాతం, 25% అంచనాతో అతివృష్టి,16% అంచనాతో తక్కువ వర్షపాతం, 2% అంచనాతో అనావృష్టి ఏర్పడవచ్చని భావిస్తున్నారు. 50 సంవత్సరాల నగటు అంచనాలతో సానుకూలమైన వర్షపాతం 2015-16 సంవత్సరంలో ఆర్థిక వ్యవస్థకు ఊతం కల్పించనుంది.

రెండవ దశ పార్లమెంటరీ బడ్జెట్ సమావేశాలు ఏప్రిల్ 20 సోమవారం నుండి ప్రారంభమై మే 8వ తేదిన ముగియనున్నాయి.ఈ సమావేశాల్లో ల్యాండ్ ఎక్విజిషన్ ఆర్డినెన్స్ మరియు జిఎస్‌టి రాజ్యాంగ సవరణ బిల్లును ఆమోదింప చేయనున్నారు. ఈ రెండు సవరణలు ఆర్థిక సంస్కరణలను మరింత వేగవంతం చేయనున్నాయి. ఈ అంచనాలతోనే వరల్డ్ బ్యాంక్, ఐఎమ్ఎఫ్, రిజర్వ్ బ్యాంక్, మూడీస్ లాంటి సంస్థలు భారత్ 2014-15 లో మాదిరే 2015-16 లో కూడా 7.5% వృద్ధిని నమోదు చేస్తుందని భావిస్తున్నారు. 2015-16 సంవత్సరంలో భారత్ అభివృద్ధిలో చైనాని అధిగమిస్తుందని ఐఎమ్ఎఫ్ అంచానా వేస్తోంది. ప్రధాని నరేంద్ర మోడీ కేనడా పర్యటనలో రాబోయే 3 సంవత్సరాలలో 3,000 టన్నుల యురేనియంను భారత్‌కు సరఫరా చేసే విధంగా ఒప్పించగలిగారు. కెనడాకు చెందిన అనేక పెన్షన్ ఫండ్లు భారత మార్కెట్లో మదుపు చేయడానికి ఆహ్వానించారు. ఫ్రాన్స్‌తో ఏర్పరుచుకున్న రాఫెల్ ఫైటర్ సరఫరా ఒప్పందంతో 30% విలువగల ఆర్డర్‌లు మేక్ ఇన్ ఇండియా పథకంలో భాగంగా భారతీయ సంస్థలకు లభించనున్నాయి. ఫ్రాన్స్ న్యూక్లియర్ రియాక్టర్‌ల ముడి పరికరాలను భారత్‌లో ఉత్పత్తి చేయడానికి అంగీకరించింది. ఆస్ట్రేలియాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని భారత్ ఏర్పరచుకోబోతోంది. ఇరాన్ అమెరికా సయోధ్యతో అంతర్జాతీయ చమురు ధరలు భారీగా తగ్గనున్నాయి. 2020 సంవత్సరం నాటికి ఆటోమొబైల్ పరిశ్రమ ప్రస్తుతం ఉన్న 12 బిలియన్ల డాలర్ల ఎగుమతుల నుండి 30 బిలియన్ల డాలర్లను అధిగమించనుంది. ఈ సంవత్సరం అనూహ్యంగా, పరిమాణాత్మకంగా భారత్ ప్రపంచంలో నాలుగో అతి పెద్ద ఆటో మార్కెట్‌గా వృద్ధి చెందనుంది. అనేక కంపెనీలు ఈ వారంలో చక్కటి వార్షిక ఫలితాలను ప్రకటించనున్నాయి.

ఫైన్ కంపెనీల షేర్లను కొనుగోలు చేయడానికి ఇదే ఫైన్ మూమెంట్...

దోరడ్ల శివ నాగేశ్వరరావు

## విషయ సూచిక


| | |
|---|---|
| ☼ లాభాల స్వీకరణ | 3 |
| ☼ ఈ వారం అవకాశం | 4 |
| ☼ ముఖచిత్ర కథనం | 5 |
| ☼ సెన్సెక్స్ -30 | 12 |
| ☼ నిఫ్టీ - 50 | 13 |
| ☼ వన్‌టైమ్ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజీ | 14 |
| ☼ స్టెప్‌వైజ్ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజీ | 15 |
| ☼ బిఎస్‌ఇ సమాచారం | 16 |
| ☼ ఈ వారం మరో అవకాశం | 17 |
| ☼ ఆర్థిక ఫలితాలు | 18 |
| ☼ కొలమానం పరిమాణం | 23 |
| ☼ పెరిగిన ప్రమోటర్‌ల వాటాలు | 24 |
| ☼ రిజల్ట్ క్యాలెండర్ | 33 |
| ☼ గాసిప్స్ | 34 |
| ☼ ఆప్షన్ పోర్ట్‌ఫోలియో | 38 |
| ☼ ఫ్యూచర్ పోర్ట్‌ఫోలియో ట్రాకర్ | 39 |
| ☼ సిప్ | 40 |
| ☼ స్టార్ సిప్ | 45 |
| ☼ ఈక్విటీ సిప్ ట్రాకర్ | 46 |
| ☼ బ్లైండెక్స్ సిప్ | 47 |
| ☼ ప్రశ్నలు జవాబులు | 48 |
| ☼ మార్కెట్ పదరంగం | 50 |
| ☼ అధిక లావాదేవీలు | 52 |
| ☼ డివిడెండ్ స్ట్రిప్పింగ్ | 57 |
| ☼ స్థిరాదాయం | 58 |



Edited, Printed and Published by :

Siva Nagesvara Rao Doradla
B.Com, FCA

on behalf of

WealthMore Media (P) Ltd.,
# 602, 6th Floor,
Babukhan Estate,
Basheer Bagh, Hyderabad - 500001.
Ph. No: 040- 23318636,
Url: www.shareguruteluguweekly.com
Email: gmradhakrishna@hotmail.com

Printed at :
Arunodaya Notebook
Manufacturers Private Limited,
33-5-9, Papaiah Street, Seetharampuram,
Vijayawada - 520 002.
Ph : 0866 - 2439927, 2439463